ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కుమరం భీం జిల్లా వార్తలు
8
ఆదివారం 4 ఫిబ్రవరి 2024



నిరుపయోగంగా.. సెగ్రిగేషన్ షెడ్లు

- లక్షలు వెచ్చించి నిర్మించిన గత ప్రభుత్వం
- నిర్మాణాలకే పరిమితమైన వైనం
- పట్టించుకోని గ్రామపంచాయతీల పాలకులు
- కొరవడిన అధికారుల పర్యవేక్షణ



రెబ్బెనలోని సేంద్రియ ఎరువుల కేంద్రం

బెజ్జూరు, ఫిబ్రవరి 3: గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపరచడంతో పాటు వ్యర్థాలతో సేంద్రియ ఎరువు తయారీ లక్ష్యంగా సెగ్రిగేషన్ షెడ్లు నిర్మించారు. పల్లెల అభ్యున్నతి కోసం అప్పటి ప్రభుత్వం గ్రామాల్లో సేంద్రియ ఎరువులు తయారీ కోసం షెడ్ల నిర్మాణం చేపట్టింది. పారిశుధ్య నిర్వహణతో పాటు సేంద్రియ ఎరువును సమకూర్చాలని ఒక్కో పంచాయతీకి సెగ్రిగేషన్ షెడ్డును అందుబాటులోకి తీసురావాలని సంకల్పించారు. ఒక్కో షెడ్డుకు రూ.2.40 లక్షలు మంజూరు చేసింది.

గ్రామాల్లో సేకరించిన చెత్తను ఇక్కడికి చేర్చి గాజు, ఇనుము, ప్లాస్టిక్ వంటి తదితర పొడి చెత్త వ్యర్థాలను వేరుచేసి భద్రపరుస్తారు. తడి చెత్తను కుండీలలో వేసి సేంద్రియ ఎరువుగా తయారు చేస్తారు. వీటి నిర్వహణ బాధ్యతను సర్పంచ్‌లకు అప్పగించారు. వీటి ద్వారా గ్రామాల్లో సేంద్రియ ఎరువులను తయారు చేసి రైతులకు విక్రయించాలి. కాగా ఆయా గ్రామాల్లో నిర్మాణాలు పూర్తయినా సెగ్రిగేషన్ షెడ్లు అలంకారప్రాయంగా మారా యి. మరికొన్ని చోట్ల షెడ్లలోని గదుల్లో తడి, పొడి చెత్తను వేసి అలాగే వదిలేశారు. దీంతో సెగ్రిగేషన్ షెడ్ల పరిసర ప్రాంతాల్లో కాలుష్యం పెరుగుతోంది. సేంద్రియ ఎరువు తయారు చేయడానికి నిర్మించిన షెడ్లు ఎక్కడా కూడా ఉపయోగంలోకి తేకుండా వదిలేశారు.

జీపీలకు ఆదాయం సమకూరాలన్న ఉద్దేశంతో..

జిల్లా వ్యాప్తంగా మొత్తం 335గ్రామ పంచాయతీలు గ్రామ పంచాయతీకి ఒకటి చొప్పున మొత్తం 335షెడ్లు నిర్మించారు. గ్రామాల్లో సేంద్రియ ఎరువుల తయారీపై సరైన అవగాహన లేకపోవడంతో ప్రభుత్వ ఆశయం నెరవేరడం లేదు. ప్రతిరోజు ఇళ్ల నుంచి సేకరించిన తడి, పొడి చెత్తను వేరు చేసి సేంద్రియ ఎరువు తయారు చేసి అమ్మితే గ్రామపంచాయతీకి ఆదాయం సమకూరుతుంది. ఈ సేంద్రియ ఎరువుల తయారీకి అప్పట్లో వానపాములను కూడా సరఫరా చేసినా ఫలితం లేకుండా పోయిందన్న విమర్శలు ఉన్నాయి.

అవగాహన లోపంతోనే..

గ్రామాల్లో పారిశుధ్య సిబ్బందికి, కార్యదర్శులకు సేంద్రియ ఎరువు తయారీపై అవగాహన లేకపోవడంతోనే సెగ్రిగేషన్ షెడ్లు నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. అప్పట్లో వీరికి శిక్షణ ఇచ్చినప్పటికీ వర్మికంపోస్టు తయారీ పద్ధతి తెలియకపోవడం, పంచాయతీల్లో సరిపడా సిబ్బంది, గ్రామాల్లో డంప్‌యార్డులు లేకపోవడంతోనే ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. సంబంధిత అధికారులు పట్టించుకోని కారణంగా వృథాగా మారాయి. కొన్ని పంచాయతీల్లో మాత్రం షెడ్లను వినియోగించుకుంటూ సేంద్రియ ఎరు వును తయారీ చేసి పంచాయతీకి ఆదాయం సమకూర్చుతున్నా పూర్తిస్థాయిలో తయారీలేక ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదు.

ఇప్పుడైనా ఉపయోగంలోకి వచ్చేనా?

గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన సెగ్రిగేషన్ షెడ్ల నిర్మాణంతో అటు ప్రజలకు, ఇటు ప్రభుత్వానికి పెద్దగా ఎలాంటి ఉపయోగం లేకుండా పోయింది. వీటి నిర్మాణంలో చూపిన శ్రద్ధ నిర్వహణలో చూపకపోవడంతో ఎరువుల తయారీకి అవకాశం ఉన్నా అందిపుచ్చుకోలేదు. కాగా రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో సేంద్రియ ఎరువుల తయారీపై దృష్టి సారిస్తారేమోనన్న ఆశలు చిగురిస్తు న్నాయి. ప్రస్తుతం గ్రామపంచాయతీల పాలనా గడువు కూడా ముగియడంతో ఇప్పుడు వీటి నిర్వహణపై సందిగ్ధం నెలకొంది. పంచాయతీలకు ఇప్పట్లో ఎన్నికలు నిర్వహించేం దుకు సిద్ధంగా లేకపోవడంతో గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించింది. దీంతో ప్రత్యేక అధికారులైనా సేంద్రియ ఎరువుల తయారీపై దృష్టి సారిస్తారో లేదో తెలియాల్సి ఉంది. ఇక కొత్త ప్రభుత్వమైనా వీటిపై ప్రత్యేక దృష్టిసారించాలని ప్రజలు కోరుతున్నారు.

వినియోగంలోకి తెస్తాం..:ఉమర్ హుస్సేన్, జిల్లా పంచాయతి అధికారి



జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఏర్పాటు చేసిన సెగ్రిగేషన్ షెడ్లను వినియోగంలోకి తెచ్చి సేంద్రియ ఎరువుల తయారీకి చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే గ్రామ పంచాయతీల పదవీకాలం పూర్తైంది. ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతున్నందున త్వరలో వారికి శిక్షణ ఇచ్చి గ్రామాల్లో సేంద్రియ ఎరువుల తయారీ చేయించి పంచాయతీలకు ఆదాయం సమకూరేలా చర్యలు తీసుకుంటాం.

జిల్లా కోర్టు అభివృద్ధికి కృషి

- హైకోర్టు న్యాయమూర్తి సూరెపెల్లి నంద



సమావేశంలో మాట్లాడుతున్న హైకోర్టు న్యాయమూర్తి నంద

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 3: జిల్లా కోర్టు అభివృద్ధికి కృషిచేస్తామని హైకోర్టు న్యాయమూర్తి సూరెపెల్లి నంద అన్నారు. శనివారం జిల్లా కేంద్రానికి విచ్చేసిన ఆమెకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంవీ రమేష్, సీనియర్ సివిల్ జడ్జి యువరాజు, జ్యుడిషియల్ ఆఫీసర్ అజయ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సతీష్‌బాబు ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ జిల్లాకు అడ్మినేస్ట్రేటివ్ జడ్జీగా ఉన్న తాను జిల్లా పర్యటనకు రావడం సంతోషంగా ఉందన్నారు. జిల్లా కోర్టులో ఉన్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. అంతకుముందు పలువురు పేర్కొన సమస్యల పట్ల స్పందిస్తూ జిల్లా కోర్టు ఆవరణలో 10కోర్టుల భవనానికి శంకుస్థాపన చేసే విధంగా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తితో మాట్లాడతానని అన్నారు. సిర్పూర్ కేంద్రంలో రెండు అదనపు కోర్టుల ఏర్పాటు కోసం, జిల్లా కేంద్రంలో అట్రాసిటీ కోర్టు వినియోగదారుల ఫోరంలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా 40 సంవత్సరాల నుంచి ప్రాక్టీస్‌లో ఉన్న సీనియర్ న్యాయవాదులను ఆమె శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర బార్ అసోసియేషన్ సభ్యుడు ఫణీంద్ర భార్గవ్, సీనియర్ న్యాయవాదులు ఆమ్టె శంభు, కిషోర్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

ఆదివాసీలపై కాంగ్రెస్‌ది కపట ప్రేమ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

ఆసిఫాబాద్‌రూరల్, ఫిబ్రవరి 3: ఆదివాసీలపై కాంగ్రెస్ ప్రభుత్వం కపట ప్రేమ చూపిస్తోందని ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆమె మాట్లాడారు. తమ హయాంలోనే ఆదివాసీల అభివృద్ధి జరిగిందన్నారు. గతంలో ఆదివాసీలపై కాల్పులు జరిపి ఇప్పుడు మొసలి కన్నీరు కార్చడం విడ్డూరంగా ఉందన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే తప్ప ఆదివాసీల మీద ప్రేమలేదన్నారు. ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని ప్రకటించి ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేసీఆర్ కుటుంబ సభ్యులపై అసభ్య పదజాలన్ని వాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బీఆర్ఎస్ రాష్ట్రకార్యదర్శి అరిగెల నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలోనే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి చెందిందన్నారు. మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఇంద్రవెల్లి సభతో ఆదివాసీలకు ఒరింగిందేమీ లేదన్నారు. ఆదివాసీల పక్షపాతి బీఆర్ఎస్ పార్టీ అన్నారు. సీఎం తన భాషను మార్చుకోవాలన్నారు.

హైకోర్టు న్యాయమూర్తిని కలిసిన కలెక్టర్, ఎస్పీ



హైకోర్టు న్యాయమూర్తికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న కలెక్టర్ హేమంత్ బోర్కడే

ఆసిఫాబాద్‌రూరల్, ఫిబ్రవరి 3: తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి సూరెపల్లి నంద శనివారం జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత్ బోర్కడే, జిల్లా ఎస్పీ కె సురేష్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు.

బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో

పెంచికలపేట, ఫిబ్రవరి 3: మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఎంపీడీవో రమేష్ బాధ్యతలు స్వీకరించారు. గతంలో మంథనిలో ఎంపీడీవోగా విధులు నిర్వర్తించి ఆయన ఇక్కడికి బదిలీపై వచ్చారు. నూతన ఎంపీడీవోను మండలపరిషత్ సిబ్బంది సన్మానించారు.

గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ

- కలెక్టర్‌తో వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి సీతక్క



వీసీలో పాల్గొన్న కలెక్టర్, అదనపు కలెక్టర్

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 3: రాష్ట్రంలో ప్రత్యేక అధికారుల ద్వారా గ్రామపంచాయతీల అభివృద్ధికి ప్రత్యేకకార్యచరణ రూపొందించి అమలు చేస్తామని గ్రామీణాభివృద్ధి, స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క అన్నారు. శనివారం ములుగు జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా హైదరాబాద్ నుంచి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియాతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్‌లు, అదనపు కలెక్టర్‌లు, పంచాయతీ, గ్రామీణాభివృద్ధి అధికారులు, ఇంజనీరింగ్ అధికారులతో గ్రామ పంచాయతీల అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. రానున్న వేసవిలో తాగునీటిఎద్దడి లేకుండా చూస్తామన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం సమర్థవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీల్లో 2నుంచి ప్రత్యేకాధికారులు బాధ్యతలు తీసుకున్నారని అన్నారు. ప్రతి పంచాయతీకి మండలస్థాయి అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించినట్లు తెలిపారు. వేసవిలో తాగునీటికి ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా గ్రామీణ నీటిసరఫరా అధి కారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి కుటుంబానికి మిషన్ భగీరథ తాగునీరు అందిసామని తెలిపారు. గ్రామపంచాయతీల్లో ఉపాధి హామీ పథకం కింద మంజూరైన పనులను వెంటనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకోడంతో పాటు తాగునీరు, పారిశుధ్యం, నర్సరీ నిర్వహణ, మొక్కల సంరక్షణ, డంపింగ్ యార్డుల నిర్వహణ, వైకుంఠ దామాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈనెల7నుంచి 15 వరకు గ్రామపంచాయతీల్లో పారిశుధ్యంపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ దీపక్‌తివారి, పంచాయతీ అధికారి ఉమర్ హుస్సేన్, గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్ పాల్గొన్నారు.

మహిళలు సమస్యలపై నిర్భయంగా సంప్రదించాలి

- ఎస్పీ సురేష్‌కుమార్

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 3: మహిళలు సమస్యలెదురైనప్పుడు నిర్భయంగా పోలీసు లను సంప్రదించాలని ఎస్పీ సురేష్‌కుమార్ అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేవంలో ఆయన మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం షీటీం, యాంటీఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థులు, మహిళలు అన్యాయా నికి గురైనప్పుడు ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా వ్యాప్తంగా జనవరిలో షీటీంలు ఒక ఎఫ్ఆఐర్ నమోదు చేశాయన్నారు. ఏమైనా సమస్యలుంటే నేరుగా ఫోన్ 8712670564 లేదా డయల్ 100కు సమాచారం అందించాల న్నారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతా మన్నారు.

కబ్జాదారుడిపై చర్యలు తీసుకోవాలి

రెబ్బెన, ఫిబ్రవరి 3: రెబ్బెన మండల జాతీయ రహదారి పక్కన ఉన్న భూమిని బీఆర్ఎస్ నాయకుడు పందిర్ల మధునయ్య కబ్జా చేశారని, వెంటనే తగిన చర్యలు చేపట్టాలని కోరుతూ తహసీల్దార్ సమీర్‌కు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రమేష్ ఫిర్యాదు చేశాడు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేవులగూడ జాతీయ రహదారి పక్కన ఉన్న విలువైన ప్రభుత్వ భూమి సర్వే నెంబరు 342 గంగాపూర్ శివారులో ఉందని తెలిపారు. ఆ భూమిని యథేచ్ఛగా కబ్జా చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రమేష్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దుర్గం దేవాజీ, మాజీ సర్పంచి గంటుమేర పాల్గొన్నారు.

పర్యావరణ అవగాహన కోసం నేచర్‌క్యాంప్

- డీఈవో అశోక్



అడవిపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

కాగజ్‌నగర్, ఫిబ్రవరి 3: పర్యావరణ అవగాహన కోసం నేచర్ క్యాంప్‌లను నిర్వహిస్తున్నట్టు డీఈవో అశోక్ తెలిపారు. శనివారం కాగజ్‌నగర్ మండల ప్రాథమిక పాఠశాల స్కూల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నేషనల్ గ్రీన్‌కోర్ (జాతీయహరితదళం) ఆధ్వర్యంలో 8నుంచి 10వతరగతి చదువుతున్న విద్యార్థులకు నేచర్ క్యాంపులను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంతో విద్యార్థులకు ప్రకృతిపై స్పష్టమైన అవగాహణ వస్తుందన్నారు. మూడు రోజులలో రెండు రాత్రులు అడవిలోనే గడపటంతో మొక్కలు, జంతువుల గురించి తెలుసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో జాతీయ హరిత దళం రీజినల్ కోఆర్డినేటర్ విద్యాసాగర్, జిల్లా సైన్స్ అధికారి మధుకర్, సమగ్ర శిక్షణ కోఆర్డినేటర్ అబుదాలి, నోడల్ అధికారి దేవాజీ, ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత, వరలక్ష్మి, అనురాధ, విజయలక్ష్మి పాల్గొన్నారు.



ప్రమాదరహిత గనులుగా తీర్చిదిద్దాలి



కాసిపేట గనిపై మాట్లాడుతున్న సేఫ్టీజీఎం గుప్తా

కాసిపేట, ఫిబ్రవరి 3: ప్రమాదరహిత గనులుగా తీర్చిదిద్దడంలో కార్మికులందరూ భాగస్వాములు కావాలని రామగుండం రీజియన్ సేఫ్టీ జీఎం కేహెచ్ఎన్ గుప్తా అన్నారు. శనివారం కాసిపేట గనిపై గని అధికారులకు సేఫ్టీపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ పని ప్రదేశాల్లో కార్మికులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు పనిస్థలాలను పరిశీలిస్తూ రక్షణ చర్యలు చేపట్టాలన్నారు.రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధిస్తూ ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో కేకే గ్రూపు ఏజెంటు రాందాస్, ఏఐటీయూసీ పిట్‌సెక్రెటరీ మీనుగు లక్ష్మీనారాయణ, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రవీందర్,గనిమేనేజర్ అల్లావుద్దీన్, రక్షణాధికారి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ అధికారికి ఘన సన్మానం

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 3: శ్రీరాంపూర్ ఏరియాలో జూనియర్ ఇంజనీర్(సివిల్)గా పనిచేస్తూ రిటైర్అయిన ఎంఎస్ఆర్‌కె ప్రసాద్‌ను అధికారుల సంఘం(సీఎంఓఏఐ) శ్రీరాంపూర్ యూనిట్ ఆధ్వర్యంలో శనివారం సన్మానించారు. ఎల్లందుక్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయనతోపాటు గతపాలకవర్గానికి చెందిన అధ్యక్షుడు ఎండి అబ్దుల్ ఖాదిర్, సంయుక్త కార్యదర్శి పి రమేష్‌బాబు, కోశాధికారి వి దేవేందర్ రెడ్డి సైతం సత్కరించారు. ముఖ్య అతిథులుగా ఏరియా జీఎం బి సంజీవరెడ్డి, అధికారుల సంఘం శ్రీరాంపూర్ అధ్యక్షుడు కె వెంకటేశ్వర్ రెడ్డి హాజరై మాట్లాడారు. ఉద్యోగ విరమణ అనంతరం జీవితాన్ని ఆనందంగా గడపాలని ఆకాక్షించారు.

పెన్షన్ పెంపునకు కేంద్రం హామీ

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 3: బొగ్గు గనుల్లో పనిచేసి రిటైర్ అయిన ఉద్యోగుల పెన్షన్ పెంపుదలకు కేంద్రప్రభుత్వం హామీ ఇచ్చిందని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు దండంరాజు రాంచందర్ రావు, ప్రధాన కార్యదర్శి బూపెల్లి బానయ్య తెలిపారు. ఢిల్లీలో ఆల్ ఇండియా కోల్‌పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం సమావేశం నిర్వహించగా, సింగరేణి నుంచి రిటైర్డ్ సంఘం నాయకులు తరలివెళ్లారు. కేంద్రబొగ్గు మంత్రిత్వశాఖ అదనపుకార్యదర్శి రూపిందర్ బ్రార్, ఏఐసీపీఏ కన్వీనర్ పికె సింగ్ రాథోడ్, ఢిల్లీశాఖ అధ్యక్షుడు అబ్దుల్‌కలాం, ఉపాధ్యక్షుడు బికె శ్రీవాస్తవ, ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈనెల12న తాము ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరసన చేపడతామని తెలుపగా, పింఛన్ పెంచేందుకు తాము కృషిచేస్తామని అధికారులు హామీఇచ్చారు. అయితేపెన్షన్ పెంపుదలపై హామీ లభించినందున నిరసనను వాయిదావేస్తున్నట్లు నాయకులు తెలిపారు. అలాగేమార్చి మొదటివారంలో బిలాస్‌పూర్‌లో మళ్లీఅసోసియేషన్ సమావేశం ఏర్పాటు చేస్తున్నామని, తమను ఆహ్వానించారన్నారు. సమావేశంలో ఉప ప్రధానకార్యదర్శి అళవందార్ వేణుమాధవ్, కోశాధికారి ఎం విజయబాబు, ఉపాధ్యక్షులు కె బీరయ్య, సంయుక్త కార్యదర్శి ఎస్ నర్సింగ్‌రావు ఉన్నారు.

ఏఐటీయూసీ కృషితోనే ఉద్యోగాలు

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 3: ఏఐటీయూసీ కృషితోనే యాజమాన్యం నిలిచిపోయిన ఉద్యోగాలు ఇస్తున్నట్లు ఆ యూనియన్ ఉపప్రధానకార్యదర్శులు కె వీరభద్రయ్య, ముస్కె సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి బాజీసైదా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మెడికల్ బోర్డు ద్వారా అన్‌ఫిట్ అయిన కార్మికుల పిల్లలు, వీటీసీ పూర్తిచేసుకున్న వారు, ఒక రోజు ఉద్యోగం చేసిన జూనియర్ అసిస్టెంట్ అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వాలని తమ యూనియన్ ఆధ్వర్యంలో వినతిపత్రాలు ఇచ్చామన్నారు. ఆందోళనకు స్పందించి యాజమాన్యం లెటర్లు ఇవ్వడానికి అంగీకరించిందన్నారు. అయితే సంబంధిత పత్రాలు హైదరాబాద్ కార్యాలయంలో ఇచ్చేందుకు ఏర్పాట్లు చేయడం సరికాదన్నారు. ఏరియాలలో మాత్రమే ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

సింగరేణిలో మళ్లీ రాజకీయ జోక్యం

- గతంలో బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్

మందమర్రి టౌన్, ఫిబ్రవరి 3: సింగరేణిలో రాజకీయ జోక్యం రోజురోజుకు పెరిగిపోతోందని, గతంలో బీఆర్ఎస్ పార్టీ ఉంటే ప్రస్తుతం దాని స్థానంలో కాంగ్రెస్ పార్టీ చేరిందని గుర్తింపు సంఘం బ్రాంచి కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ విమర్శించారు. శనివారం యూనియన్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ డిపెండెంట్ బదిలీ వర్కర్లకు హైదరాబాద్‌లో రాజకీయ నాయకుల సమక్షంలో ఆఫీసు ఆర్డర్లు ఇస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. వివిధఏరియాల నుంచి హైదరాబాద్‌కు వెళ్లాలంటే వారికి ఉండేందుకు సౌకర్యాలు, చార్జీలు ఎవరు ఇస్తారన్నారు. ఇది రాజకీయ లబ్ధిపొందడానికి కాదా అని ప్రశ్నించారు. సింగరేణిలో రాజకీయ జోక్యం పెరుగుతుందనడానికి ఇది ఉదాహరణ అన్నారు. కార్యక్రమంలో సలేంద్ర సత్యనారాయణ, దాగం మల్లేష్, అంజయ్య పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 3: ఈనెల 16 నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కాంట్రాక్టుకార్మికుల జేఏసీ నాయకులు పేర్కొన్నారు. జేఏసీ ఆధ్వర్యంలో బెల్లంపల్లి రీజియన్ సదస్సును సీసీసీలోని నర్సయ్య భవన్‌లో నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలన్నారు. ఇందుకు సమ్మె ఒక అస్త్రమని, దేశవ్యాప్తంగా 16న నిర్వహించే సమ్మెను సింగరేణి కాంట్రాక్టు కార్మికులు విజయవంతం చేయాలని కోరారు.

కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎండీ అక్బర్ అలీ, బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్‌ఖాన్, దొడ్డిపట్ల రవీందర్, యూనియన్ల నాయకులు పాల్గొన్నారు.

నేడు పంచాయతీ కార్యదర్శుల ఆత్మీయ సమ్మేళనం

ఆసిఫాబాద్‌రూరల్, ఫిబ్రవరి 3: పంచాయితీ కార్యదర్శుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం స్థానిక ఎస్ఎం గార్డెన్‌లో నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాటవేణి కృష్ణ, బండి శ్రావణ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ హేమంత్ బోర్కడే, అదనపుకలెక్టర్ దీపక్ తివారి, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీకాంత్‌గౌడ్ హాజరవుతారన్నారు. కావున జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులు హాజరు కావాలని వారు కోరారు

క్రీడలతో మానసికోల్లాసం

- మాజీ ఎంపీ గోడాం నగేష్

సిర్పూర్(యు), ఫిబ్రవరి 3: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని మాజీఎంపీ గోడాం నగేష్ అన్నారు. మండలంలోని నేట్నూరులో శనివారం నిర్వహించిన కబడ్డీ టోర్నమెంట్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆటలతో పాటు చదువుకు ప్రాముఖ్యత ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో మండల వీటీడీఏ చైర్మన్ కుర భీంరావ్, మాజీ సర్పంచ్ అర్క నాగోరావ్, తోడ్సం ధర్మారావ్, మడావి భొజ్జిరావ్ తదితరులు పాల్గొన్నారు.

సదా మీ సేవలో ఆంధ్రజ్యోతి
అ చిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి
చందాదారులు/సంవత్సర చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!
అయితే దిగువ పేర్కొన్న ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు
మా సిబ్బంది తక్షణం వచ్చి మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు.
పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం
ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు.
మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు.
కుమ్రం భీం ఆసిఫాబాద్: 84639 54674
C.O : 99854 11276
ఇట్లు: బ్రాంచ్ మేనేజర్


ఈనెల 9న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి | తారకరామ 70ఎంఎం - కాచిగూడ
ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ | శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ | మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ | శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ | వైజయంతి 70 ఎ/సి - నాచారం
రామకృష్ణ 70ఎంఎం ఎ/సి - ఆబిడ్స్ | సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ | SV సినీప్లెక్స్ 70 ఎంఎం - పటాన్‌చెరు
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ | అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్
సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం | సూపర్ 70 ఎ/సి - బాలాపూర్
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల | స్వప్న కాంప్లెక్స్ - కాటేదాన్
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ | శ్రీలక్ష్మి క.మం 70 - అల్వాల్
సంగీత 70 - ఆర్.సి.పురం | శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ
ఈశ్వర్ 70 - అత్తాపూర్ | శ్రీరమణ 70ఎంఎం - అంబర్‌పేట
శివశక్తి 70 ఎ/సి - కాప్రా | గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ | వెంకటేశ్వర 70 - తూప్రాన్
శ్రీ సాయిరాం 70 - మల్కాజిగిరి | ముకుంద్ 70 - మేడ్చల్
జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం | మరియు మీ అభిమాన థియేటర్లలో
GLOBAL CINEMAS LLP

సినిమా వార్తల కోసం www.andhrajyothy.comను క్లిక్ చేయండి

ఈనెల 07న బ్రహ్మాండమైన విడుదల




సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్ 8.00,11.15,2.30,6.15,9.30
దేవి 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్ 8.00am
సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్ 8.00am
సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్ 8.00,11.00,2.00,6.00,9.00
విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 8.00am | భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 8.00am | మల్లికార్జున 70 - కూకట్‌పల్లి 8.00am
NATTIS ENTERTAINMENTS RELEASE

సర్పంచుకు సన్మానం

జైపూర్, ఫిబ్రవరి 3: మండలంలోని శివ్వారం గ్రామపంచాయతీ కార్యాలయంలో శివ్వారం మాజీ సర్పంచు ఆవిడపు గణేష్, మాజీ ఉప సర్పంచు , వార్డు సభ్యులను గ్రామ ప్రత్యేకాధికారి ఎంపీవో అనిల్, కార్యదర్శి శ్వేత శనివారం ఘనంగా శాలువాలతో సన్మానించారు. సర్పంచు దంపతులను పారిశుధ్య సిబ్బంది, రేషన్ డీలర్లు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు శాలువాలతో సన్మానించారు.

జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ అవార్డుకు ఎంపికైన శాన్విత

ఏసీసీ, ఫిబ్రవరి 3: మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెందిన తుమ్మల శాన్విత జూనియర్ చాంబర్ ఆఫ్ ఇంటర్నేనల్ సంస్కృతిక అవార్డుకు ఎంపికైందని జూనియర్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఇండియా మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఆర్కుళ్ల రాజు శనివారం తెలిపారు. 2023-24కి కూచిపూడి విభాగంలో ఈ అవార్డుకు ఎంపికైనట్లు ఆయన పేర్కొన్నారు.



ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి

బెల్లంపల్లి, ఫిబ్రవరి 3: పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్‌బీ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లి సాగర్ అన్నారు. పట్టణంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది కానీ పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఉద్యోగ నోటిఫికేషన్‌లు వెంటనే విడుదల చేయాలని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి చెల్లించాలని డిమాండ్ చేశారు. సమావే శంలో వంశీ, బిందు, గీత, సాగరిక, శ్రీకాంత్, సాగర్, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులను నిలిపివేయాలి

కన్నెపల్లి, ఫిబ్రవరి 3: కన్నెపల్లి మండల కేంద్రంలో అనుమతులు లేకుండా సీసీ రోడ్డు వేస్తున్న పనులను వెంటనే నిలిపివేయాలని కాంగ్రెస్ నాయకులు శనివారం ఎంపీడీవో రాధాకిషన్‌కు వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఎంపీడీవో రాధాకిషన్ పనులను నిలిపివేయించారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచు గడ్డల వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు గోమాస డాగయ్య, బూర్కుటి లక్ష్మణ్, చింతపురి వెంకటి పాల్గొన్నారు.

8న ఉచిత నేత్ర వైద్య శిబిరం

చెన్నూరు, ఫిబ్రవరి 3: చెన్నూరు పట్టణంలోని కొత్త బస్టాండ్ ప్రాంతంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 8న ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించనున్నామని లైన్స్‌క్లబ్ అధ్యక్షుడు వెంకటేశ్వర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు శిబిరం ఉంటుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రత్యేకాధికారులతో సమావేశం

మందమర్రిరూరల్, ఫిబ్రవరి 3 : మండలంలోని గ్రామపంచాయతీల ప్రత్యేకాధికారులతో శనివారం తహసీల్దార్ కార్యాలయంలో మంత్రి సీతక్క వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చూడాలని, ఈజీఎస్ పనులు సవ్యంగా సాగేలా , పారిశు ధ్య పనులు ముమ్మరంగా నిర్వహించేలా చూడాలని సూచించారు. తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీవో శశికళ, ఎంపీవో బీరయ్య పాల్గొన్నారు.

మాజీ విప్ బాల్క సుమన్ పరామర్శ

మందమర్రిటౌన్, ఫిబ్రవరి 3: మాజీ ప్రభుత్వ విప్, మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బాల్క సుమన్ శనివారం రాత్రి బీఆర్ఎస్ పట్టణ ఇన్‌చార్జి బత్తుల శ్రీనివాస్ అనారోగ్యంతో బాధపడుతుండడంతో అతడి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే అదే కాలనీలో ఉంటున్న బీఆర్ఎస్ నాయకుడు తొగరి వెంకన్న తల్లి అనారోగ్యానికి గురి కాగా బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. గాంధీనగర్‌లోని బీఆర్ఎస్ నాయకుడు బర్ల సదానందం తండ్రి ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. సుమన్ వెంట నాయకులు బడికెల సంపత్, జె రవీందర్, బండారి సూరిబాబు, మద్ది శంకర్ తదితరులు ఉన్నారు.

సీఐ అంజయ్యకు సన్మానం

జైనూర్, ఫిబ్రవరి 3: జైనూరు సీఐగా బాధ్యతలు స్వీకరించిన కె అంజయ్యను శనివారం అంబేద్కర్ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. మండల వాసులు విధి నిర్వహణలో పోలీసులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు కాంబ్లే అన్నారావ్, సోనకాంబ్లే సిద్దార్థ్ తదితరులు పాల్గొన్నారు.

ACTION-PACKED BLOCKBUSTER నేడే చూడండి



స్వప్న 70ఎంఎం ఎ/సి - కాటేదాన్ 6.00pm

SUPER HIT నేడే చూడండి



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,6.00

విజయవంతమైన 4వ వారం



సప్తగిరి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్
సంధ్య 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్
మల్లికార్జున 70 - కూకట్‌పల్లి | BR హైటెక్ - మాదాపూర్
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ | అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్
విమల్ 70ఎంఎం - బాలానగర్ | ముక్తలక్ష్మి 70 - శంషాబాద్
అంబిక 70ఎంఎం - సికింద్రాబాద్ | VLS శ్రీదేవి 70 - చిలకలగూడ
కుమార్ 70ఎంఎం - కాచిగూడ | గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ
సుష్మ 70ఎంఎం - వనస్థలిపురం | వైజయంతి 70 - నాచారం
ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ | సూపర్ 70 - బాలాపూర్
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల | నర్తకి 70 ఎ/సి - అల్వాల్
శ్రీ సాయిరాం 70 - మల్కాజిగిరి | శ్రీకృష్ణ 70 - హయత్‌నగర్
జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం | వెంకటేశ్వర 70 - గుమ్మడిదల
శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ | శివరంజని 70 - ఇస్నాపూర్
తాక్కూర్ 70 - ఇసివిలల్ | ముకుంద్ 70 - మేడ్చల్

SUPER HIT నేడే చూడండి



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 2.00,9.00
అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30
మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15
ఇంద్రనాగేంద్ర 70ఎంఎం - కర్మన్‌ఘాట్ 7.30,9.30
సాయిపూజ 70 - సూరారం 11.00,2.00,6.00,9.00

SUPER HIT నేడే చూడండి



ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 6.15pm | స్వప్న 70 - కాటేదాన్ 11.15am

BLOCKBUSTER విజయవంతమైన 4వ వారం నేడే చూడండి



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్ 11.00,2.30,6.00,9.30
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

ఆరోగ్యం అన్నింటికన్నా విలువైన సంపద

- మెగా హెల్త్ క్యాంపును ప్రారంభించిన హైకోర్టు న్యాయమూర్తి సూరేపల్లి నంద

మంచిర్యాల కలెక్టరేట్, ఫిబ్రవరి 3: ఆరోగ్యం అన్నింటికన్నా విలువైన సంపద అని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి సూరేపల్లి నంద అన్నారు. శనివారం నస్పూర్‌లోని సింగరేణి అతిథి గృహంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, డీసీపీ సుధీర్‌రాంనాథ్‌కేకన్, సింగరేణి శ్రీరాంపూర్ జీఎం సంజీవరెడ్డిలు న్యాయమూర్తిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కోర్టుల యూనిట్, కలెక్టరేట్ సిబ్బంది, న్యాయవాదులు, ప్రజల కోసం మధుమేహం, ఈఎన్‌టీ, దంత పరీక్షలు, క్యాన్సర్, కార్డియాక్ స్క్రీనింగ్‌పై నిర్వహించిన మెగా వైద్య శిబిరాన్ని ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ మానవ జీవితంలో ఆరోగ్యాన్ని మించిన సంపద లేదని, ప్రతి ఒక్కరు ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకుని సంతోషంగా జీవించాలన్నారు. జిల్లాలో మెగా వైద్య శిబిరం, మెగా న్యాయ అవగాహన శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. ఈ సందరభంగా మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రికి చెందిన వైద్యులు బ్రెస్ట్, సర్వైకల్, ఓరల్‌క్యాన్సర్ పరీక్షలు, ఈసీజీ, 2డీఏకో పరీక్షలతో పాటు ఈఎన్‌టీ, గైనిక్, పల్మోనాలజీ, ఇతర పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో 650 మంది న్యాయవాదులు, ప్రభుత్వ శాఖల సిబ్బంది పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు. వైద్య శిబిరాన్ని దియాలిబాయ్‌లాల్‌చంద్ చారిటబుల్ ట్రస్టు తరుపున వ్యవస్థాపక చైర్మన్ దయానంద్ గౌరి ద్వారా హైదరాబాద్‌లోని మల్లారెడ్డి నారాయణ హాస్పిటల్, రోటరీ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్, రోటరీ క్లబ్ ఆఫ్ స్మార్ట్ హైదరాబాద్ వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో జిలా జిల్లా బోయ శ్రీనివాసులు, కలెక్టర్ బదావత్ సంతోష్, ఆదిలాబాద్ జిల్లా వినియోగదారుల ఫోరం అధ్యక్షురాలు మాధవి శాసనకోట, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి అర్పితమారం రెడ్డి, జిల్లా జూనియర్ సివిల్ న్యాయమూర్తులు సంపత్, ఉపనిషద్వాని, అసదుల్లా షరీఫ్, ముకేష్‌రవి, డీఎంహెచ్‌వో సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న హైకోర్టు న్యాయమూర్తి సూరేపల్లి నంద

ఏసీసీ: మంచిర్యాల జిల్లా కోర్టు భవన నిర్మాణం, న్యాయవాదుల సమస్యలను పరిష్కరిస్తానని హైకోర్టు జడ్జి జస్టిస్ సురేపల్లి నంద అన్నారు. మంచిర్యాలలోని జిల్లా కోర్టును శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు హైకోర్టు జడ్జికి స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం జడ్జికి మంచిర్యాలలో సొంత కోర్టు భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని, న్యాయవాదుల సమస్యలను పరిష్కరించాలని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన జడ్జి బోయ శ్రీనివాసులు , అదనపు సీనియర్ సివిల్ జడ్జి అర్పితరెడ్డి, జూనియర్ సివిల్ జడ్జిలు అసదుల్లా షరీఫ్ ,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొత్త సత్తయ్య, న్యాయవాదులు రవీందర్‌రావు, సదానందం, రాజేష్‌గౌడ్, గంగయ్యలచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

ఏసీసీ: న్యాయ సేవాధికార సంస్థ ద్వారా లీగల్ సర్వీసెస్ అథారిటీ యాక్ట్ -1987 (39ఆఫ్1987) సెక్షన్ ద్వారా చట్టపరమైన సేవలు అమలు చేయనున్నామని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి సూరెపల్లి నంద అన్నారు. శనివారం జిల్లా న్యాయస్థానంలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ హాల్‌ను జిల్లా జడ్జి బోయ శ్రీనివాసులు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి అర్పితమారంరెడ్డి, జిల్లా జూనియర్ సివిల్ న్యాయమూర్తులు సీహెచ్ సంపత్, ఉపనిషద్వాని, అలదుల్లా షరీఫ్, ముకేష్‌రవిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ పారా లీగల్ వాలంటీర్లు, లీగల్ ఎయిడ్, లీగల్ ఎయిడ్ క్లినిక్‌లు, స్వచ్ఛంద సామాజిక సేవా సంస్థలతో సలహా పొందిన దరఖాస్తు దారులు కూడా ఉచితంగా న్యాయ సేవలు పొందవచ్చని తెలిపారు. కార్యక్రమం లో మంచిర్యాల, లక్షెట్టిపేట, చెన్నూరు, బెల్లంపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొత్త సత్తయ్య, సురేందర్, మల్లేష్‌గౌడ్, మనోహర్, ఏజీపీలు, పబ్లిక్‌ప్రాసి క్యూటర్లు, న్యాయవాదులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి: బెల్లంపల్లిలోని కన్నాల జాతీయ రహదారి పక్కన నూతనంగా నిర్మిస్తున్న కోర్టు నిర్మాణ పనులను శనివారం తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జడ్జి సురేపల్లి నంద పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక బార్ అసోసియేషన్ సభ్యులు జడ్జికి స్వాగతం పలికారు. అనంతరం నిర్మాణంలో ఉన్న కోర్టు ఆవరణలో న్యాయవాదులతో కలిసి మొక్కలు నాటారు. కోర్టు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. మంచిర్యాల జిల్లా జడ్జి బోయ శ్రీనివాసులు, తహసీల్దార్ సుధాకర్, మున్సిపల్ కమిషనర్ భుజంగం, బార్ అసోసియేషన్ సభ్యులు, కోర్టు సిబ్బంది, ఫారెస్టు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

స్పెషల్‌క్లాస్ సబ్‌జైలు సందర్శన

ఆసిఫాబాద్‌రూరల్: తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి సూరెపల్లి నంద శనివారం జిల్లా కేంద్రంలోని స్పెషల్‌క్లాస్ సబ్‌జైలును సందర్శించారు. ఈ సందర్భంగా జైలులోని బ్యారెక్, వంటగదులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఖైదీలతో మాట్లాడుతూ జైలులో వారికి అందుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు జైలు సూపరింటెండెంట్ ప్రేంకుమార్ న్యాయమూర్తికి స్వాగతం పలికి పూల మొక్కను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయాధికారి ఎంవీ రమేష్, అసిస్టెంట్ సెషన్ జడ్జి యువరాజ, డీఎస్పీ వెంకటరమణ, సీఐ రాజు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సహాయం

కోటపల్లి, ఫిబ్రవరి 3 : జనగామ గ్రామంలో ఇటీవల అగ్ని ప్రమాదంలో నిరాశ్రయులైన చెన్నూరి పోశం అనే బాధితుని కుటుంబానికి శనివారం చెన్నూరు అన్నపూర్ణ ఆశ్రయం, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. బియ్యం, కిరాణ సామాను, బోళ్లు, బట్టలతో పాటు ఇతర సామాగ్రి అందజేశారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కోటపల్లి, ఫిబ్రవరి 3 : కిష్టంపేట నుంచి కోటపల్లికి వెళ్లే 33కేవీ విద్యుత్ లైన్ మరమ్మత్తుల కారణంగా ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈ వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కోటపల్లి, అల్గామ, దేవులవాడ సబ్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు గ్రహించాలని ఆయన కోరారు.

ఫైర్‌స్టేషన్ ఏర్పాటు ఎప్పుడు?

- ప్రమాదాల్లో బుగ్గిపాలవుతున్న ఆస్తులు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు



మంటలు ఆర్పేందుకు మందమర్రికి వచ్చిన ఫైరింజన్

మందమర్రి టౌన్, ఫిబ్రవరి 3: మందమర్రి మండలంలో ఫైర్ స్టేషన్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అనుకోని అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు సర్వం కోల్పోయి రోడ్డున పడుతున్నారు. లక్షకు పైగా జనాభా ఉన్నటువంటి మందమర్రి మండలంలో ఫైర్ స్టేషన్ లేకపోవడం ఏంటని పలువురు మండిపడుతున్నారు. రెండు దశాబ్దాలుగా చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యేలను విన్నవించినా ఫలితం లేదని వాపోతున్నారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు మంటలు ఆర్పాలంటే 15 కిలోమీటర్లు ఉన్న మంచిర్యాల, 15 కిలోమీటర్ల దూరం ఉన్న బెల్లంపల్లి ఫైర్ స్టేషన్‌కు ఫోన్ చేస్తే అవి చేరుకునే వరకు కాలి బూడిదైపోతున్నాయి. వారం రోజులుగా మందమర్రిలో రెండు అగ్ని ప్రమాదాలు సంభవించాయి. అలెక్స్ హెయిర్ సెలూన్ విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో మంటలు అంటుకుని పది లక్షల ఆస్తి నష్టం సంభవించింది. ఆ సంఘటన మరవకముందే స్థానిక ఆస్రా మసీదు వద్ద ఆటో డ్రైవర్ ప్రభాకర్ ఇల్లుకు మంటలు అంటుకుని వస్తువులు కాలిపోయాయి. చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఓటరు తుది జాబితాకు కసరత్తు

- కొత్తగా చేరిన యువ ఓటర్లు 8461
- పార్లమెంటు ఎన్నికల కోసం ఓటరు జాబితాను ఏర్పాటు చేస్తున్న అధికారులు
- కొత్తగా చేర్చుకునే వారికి ఆన్‌లైన్ ద్వారానే అవకాశం
- మరో వారం రోజుల్లో ఫైనల్ పబ్లికేషన్స్



కాగజ్‌నగర్, ఫిబ్రవరి 3: పార్లమెంటు ఎన్నికలు త్వరలో జరుగనున్న నేపథ్యంలో ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికలతర్వాత జనవరిలో 18సంవత్సరాల నిండిన యువతీయువకులు ఓటుహక్కు నమోదు చేసుకునేందుకు అవకాశాలు కల్పించారు. కాగజ్‌నగర్ ఆర్డీవో కె సురేష్, తహసీల్దార్ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో సిర్పూరు నియోజకవర్గంలోని డిగ్రీ కళాశాలల్లో అవగాహన సదస్సులను ఏర్పాటు చేశారు. ఓటు హక్కు నమోదుకు అనూహ్యస్పందన వచ్చింది. గతంలో మిస్సింగ్ అయిన వారివి కూడా చేర్చారు. ఈసారి డిగ్రీ, బీటెక్, ఇతర కోర్సుల్లో చేరిన యువతీయువకులు దరఖాస్తులు చేసుకున్నారు. దీంతో ఓటరు జాబితాలో ఏకంగా 8461 ఓటర్లు అదనంగా పెరిగారు. అసెంబ్లీ ఎన్నికల్లో సిర్పూరు నియోజకవర్గంలో 2,22,973 ఓటర్లు ఉండగా, ఇందులో కొత్త ఓటర్లు 4943 కలువటంతో 2,27,916 చేరింది. అలాగే ఆసిఫాబాద్ నియోజకవర్గంలో 2,24,661 ఓటర్లు ఉండగా, 3518 కొత్త ఓటర్లు నమోదు కావటంతో 2,28,179కు చేరుకుంది. ఆన్‌లైన్‌లో నమోదు ప్రక్రియను అధికారులు పూర్తి చేశారు. కాగా తుది జాబితాలో గతంలో చనిపోయిన వారి పేర్లను తొలగించలేదు. ఎన్నికల నిబంధనల ప్రకారం మృతిచెందిన ఓటర్లను తొలగించాలంటే సంబంధిత కుటుంబసభ్యులు మృతిడి తాలూకా డెత్ సర్టిఫికెట్ జతపర్చి బీఎల్‌వోకు అందజేస్తే వాటి ఆధారంగా తొలగించే అవకాశం ఉంది. ఇతర ప్రాంతాల్లో సెటిల్ అయిన వారి కోసం అధికారులు వారి ఇంటికి నోటీసులు పంపారు. అలాగే ఇంటి పక్కనున్న వారి సంతకాలు తీసుకొని ఓటరు జాబితాలో పేర్లు తొలగించారు. తుది ఓటరు జాబితా పబ్లికేషన్ కాగానే ఎన్నికల అధికారులకు పూర్తి నివేదికలను సమర్పించిన తర్వాత ఎన్నికల కోడ్ వచ్చే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. మరో వారం రోజుల్లో ఫైనల్ ఓటరు లిస్టు పబ్లిష్ చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ప్రక్రియ కాగానే అధికారులు పోలింగ్ బూత్‌లపై దృష్టిసారిస్తారు. అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన పోలింగ్‌బూతుల్లో ఏర్పడిన సమస్యలపై కూడా అన్నిపార్టీల నాయకులతో ఆర్డీవోలు సమావేశాలు ఏర్పాటు చేశారు. కాగజ్‌నగర్, బెజ్జూరు, పెంచికల్‌పేట మండలాల్లో పోలింగ్ బూత్‌ల సమస్యలపై ఈసారి పలుమార్పులు చేశారు. పార్లమెంటు ఎన్నికల కోసం అధికారులు పూర్తిస్థాయిలో కసరత్తు చేస్తున్నారు. ఎన్నికలకోడ్ రాక ముందే అధికారులు పెండింగ్ పనులను క్లియర్ చేస్తున్నారు. రెవెన్యూకార్యాలయాల్లో ఏ మాత్రం పెండింగ్ ఫైళ్లు ఉంచవద్దని ఉన్నతాధికారులు అధికారులకు సూచనలు చేస్తున్నారు. దీంతో వివిధ రెవెన్యూ కార్యాలయాల్లో పెండింగ్‌లో ఉన్న పనులను క్లియర్ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి..
-సురేష్, ఆర్డీవో, కాగజ్‌నగర్



తుది ఓటరుజాబితా కోసం అంతా సిద్ధం చేశారు. కొత్తగా 18ఏళ్ల నిండిన వారు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. ప్రస్తుతం వచ్చిన దరఖాస్తుల ఆధారంగా ఆన్‌లైన్ పోర్టల్‌లో దరఖాస్తులకు క్లియరెన్స్ ఇచ్చాం. ఫైనల్ పబ్లికేషన్ రాగానే తప్పులుంటే మార్పులు చేస్తాం.

తప్పిన ప్రమాదం



రోడ్డు కిందికి వెళ్లిన ఆర్టీసీ బస్సు

చింతలమానేపల్లి, ఫిబ్రవరి 3: మండలంలోని గూడెం నుంచి కాగజ్‌నగర్ మీదుగా ఆసిఫాబాద్‌కు వెళ్తున్న ఆర్టీసీ బస్సు(ఏపీ29జడ్ 20076) కర్జవెల్లి-చింతలమానేపల్లి గ్రామాల మధ్య స్టీరింగ్ విరిగి పోవడంతో అదుపుతప్పి రోడ్డు పక్కకు వెళ్లింది. దీంతో బస్సులోని ప్రయాణికులు ఆందోళన గురయ్యారు. డ్రైవర్ చాకచక్యంతో బస్సును అక్కడే నిలిపివేయడంతో అందులో ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరగలేదు. గ్రామాలకు పాత బస్సులకు పంపిస్తుండడంతో ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ప్రయాణికులు పేర్కొంటున్నారు.

నేటి నుంచి పోతరాజు ఉత్సవాలు

కెరమెరి, ఫిబ్రవరి 3: కెరమెరి మండలం సావర్‌ఖేడ గ్రామపంచాయతీ పరిధిలోని ఇందాపూర్‌లో పోతరాజు ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈనెల4,5,6తేదీల్లో నిర్వహించే ఉత్సవాల కోసం ఆలయం ముస్తాబయింది. సుమారు వంద ఏళ్ల చరిత్ర గల ఈ ఆలయంలో గిరిజనులు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తారు.

ఆత్మస్థైర్యంతో ముందుకు పోవాలి



మెమోంటో, ప్రశంసాపత్రాలతో విద్యార్థులు

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 3: విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ముందుకుపోయి పరీక్షల్లో ఉత్తమఫలితాలు సాధించాలని జిల్లా రవాణా అధికారి గందం లక్ష్మీ అన్నారు. శనివారం పట్టణంలోని జడ్పీబాలికల ఉన్నతపాఠశాలలో జిల్లాస్థాయి సోషల్ టాలెంట్‌టెస్టును నిర్వహించారు. ఈపరీక్షలకు జిల్లాలోని15 మండలాల నుంచి 150మంది పదోతరగతి విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం విజేతలకు ప్రశంసాపత్రాలు, మెమోంటోలు అందజేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి డీఈవో ఉదయ్ బాబు, ఎంఈవో మనుకుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో గావ్ చలో అభియాన్

సిర్పూర్(టి)/పెంచికలపేట, ఫిబ్రవరి 3: మండలంకేంద్రంలో బీజేపీ మండలాధ్యక్షుడు శంకర్, పెంచికల పేటలో ప్రోగ్రాం కన్వీనర్ గణపురంనగేష్ అధ్యక్షతన గావ్‌చలో అభియాన్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోనెలకొన్న సమస్యలు, పార్టీపటిష్టతపై చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. కార్యక్రమంలో నాయకులు మహేష్, బాలాజీ, ప్రవీణ్, సంతోష్ కుమార్, అశోక్, లావణ్య, ప్రశాంత్, భగవాన్, పెంచికలపేటలో మహేష్, నానయ్య, గణపతి, రాజేశ్వర్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

చలో ఢిల్లీ కరపత్రాల విడుదల

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 3: ఈనెల9న ఢిల్లీలో బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే పార్లమెంట్ ముట్టడి, జాతీయస్థాయి ఓబీసీ సదస్సుకు సంబంధించిన కరపత్రాలను బీసీసంఘంనాయకులు విడుదల చేశారు. కార్యక్రమంలో పెద్దసంఖ్యలో బీసీలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆసంఘం నాయకులు లహంకుమార్, ప్రణయ్‌కుమార్, జక్కన్న, బాలేష్ తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ కిట్ పంపిణీ

కెరమెరి, ఫిబ్రవరి 3: మండ లంలోని దేవాపూర్ గ్రామంలో యువతకు ఎస్సై విజయ్‌కుమార్ వాలీబాల్‌కిట్‌ను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత చెడువ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. గంజాయి వల్ల, బాల్య వివాహాలతో కలిగే అనర్థా లపై అవగాహన కల్పించారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

వాంకిడి, ఫిబ్రవరి 3: ఈనెల16న జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజేందర్ కోరారు. శనివారం మండల కేంద్రంలో సమ్మెకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. సమ్మెలో భాగం గా ఈనెల 11న కాగజ్‌నగర్ పట్టణంలో బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. కార్య క్రమంలో అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రాకేష్, ధర్మేందర్, సోమయ్య, దర్మ, మధు తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్లను విడుదల చేస్తున్న సీఐటీయూ నాయకులు

కుష్టు వ్యాధిపై అవగాహన

బెజ్జూరు, ఫిబ్రవరి 3: మండలంలోని పెద్ద సిద్దాపూర్ గ్రామపంచాయతీలో ఆరోగ్యసిబ్బంది కుష్టువ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు కుష్టు వ్యాధి నిర్మూలన గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పర్వీన్ సుల్తానా, కార్యదర్శివైకుంఠం, సిబ్బంది మేఘన, సుస్మిత, అంగన్‌వాడీ కార్యకర్త స్వప్న, ఈశ్వరి, సాయి, సురేష్, నాయకులు జావీద్‌పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేయిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

మున్సిపల్ చైర్మన్ ఎంపికపై ఉత్కంఠ

● వచ్చేవారంలో తేదీ ప్రకటించే అవకాశం

కాగజ్‌నగర్, ఫిబ్రవరి 3: కాగజ్‌నగర్ మున్సిపల్ చైర్మన్ ఎంపికపై ఉత్కంఠ నెలకొంది. ఈ నెల రెండో వారంలో ఎంపిక తేదీని ప్రకటించే అవకాశం ఉన్నట్టు తెలిసింది. పార్లమెంటు ఎన్నికల కోడ్ రాక ముందే మున్సిపల్ చైర్మన్ ఎన్నిక నిర్వహిస్తారని అధికారులు చెబుతున్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ దస్తగీర్ వర్గం నుంచి అభ్యర్థి ఎంపికయ్యే అవకాశాలున్నాయని పలువురు కౌన్సిలర్లు పేర్కొంటున్నారు. అలాగే వైస్‌చైర్మన్‌గా కౌన్సిలర్ రాజేందర్‌ను ఎంపిక చేయనున్నట్టు సమాచారం. కాగా సద్దాంహుస్సేన్ వర్గం కూడా తన క్యాడర్ అభ్యర్థిని గెలిపించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు ప్రచారం జరుగుతోంది. అయితే మున్సిపల్ చైర్మన్ ఎంపిక కోసం ఇంతవరకు ఎలాంటి తేదీ రాలేదని మున్సిపల్ కమిషనర్ అంజయ్య తెలిపారు. ఎన్నికల కోడ్‌కంటే ముందే నిర్వహించే అవకాశాలున్నట్టు తెలిపారు.

గ్రామపంచాయతీలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి



మాట్లాడుతున్న కలెక్టర్ బదావత్ సంతోష్

మంచిర్యాల కలెక్టరేట్, ఫిబ్రవరి 3: రాష్ట్రంలోని గ్రామపంచాయతీలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ(సీతక్క) అన్నారు. శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు, అధికారులతో సమావేశం నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ ఈ నెల 7 నుంచి 15 వరకు గ్రామాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఇందులో యువత, ప్రజలు, మహిళలను భాగస్వామ్యం చేయాలని సూచించారు. రాబోయే వేసవిలో తాగునీటి ఇబ్బందులులేకుండా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలన్నారు. సర్పంచుల పదవీ కాలం ముగియడంతో ప్రత్యేకాధికారులను నియమించామని చెప్పారు. వీరు గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అనంతరం కలెక్టర్ బదావత్ సంతోష్ అదనపు కలెక్టర్ రాహుల్‌తో కలిసి జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలనపై ప్రత్యేక దృష్టి సారి చామని చెప్పారు. ప్రత్యేక పారిశుధ్యపనులను ముమ్మరంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో శేషాద్రి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావు, జెడ్పీ సీఈవో నరేందర్ అధికారులు పాల్గొన్నారు.

అటవీ ప్రాంతంలో మృతదేహం లభ్యం



చంద్రశేఖర్(ఫైల్)

తాండూర్, ఫిబ్రవరి 3: మాదారం పంచాయతీ అటవీ పరిసర ప్రాంతంలో ఉరి వేసుకుని ఉన్న స్థితిలో మృతదేహం లభ్యమైనట్లు మాదారం ఏఎస్ఐ పెద్దయ్య తెలిపారు.అటవీ ప్రాంతంలో ఉరివేసుకుని ఆత్మహత్యచేసుకున్నట్లు శనివారం తమ కు సమాచారం అందడంతో ఆ ప్రాంతానికి వెళ్లి చూడగా మృతదేహం లభ్యమైనట్లు తెలిపారు. చుట్టు పక్కల ప్రాంతాలను పరిశీలించగా ఒక బ్యాంకు ఖాతా పుస్తకం, మరికొన్ని కాగితాలు లభించాయన ఇచెప్పారు. అందులో ఉన్న సమాచారంమేరకు చనిపోయిన వ్యక్తి మాదారం టౌన్‌షిప్‌కు చెందిన పులి చంద్రశేఖర్(40) అనే రిటైర్డు ఆర్మీ ఉద్యోగిగా గుర్తించామని తెలిపారు. సమాచారం చంద్రశేఖర్ భార్య పులి లావణ్యకు తెలియజేయగా ఆమె వచ్చి గుర్తించిందని తెలిపారు. తాగుడుకు బానిసై ఇంట్లో గొడవలు పెడుతుండేవాడని, ఈ క్రమంలో మూడునెలల క్రితం గొడవ పెట్టుకుని బయటకు వెళ్లాడని పోలీసులకు వివరించింది. చంద్రశేఖర్ భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం



కాలిపోయిన సామగ్రి

మందమర్రి టౌన్, ఫిబ్రవరి 3: పట్టణంలోని 1వ జోన్ అస్రామసీదు వద్ద శనివారం షార్ట్‌సర్క్యూట్‌తో ఇప్ప ప్రభాకర్ అనే వ్యక్తి ఇల్లు కాలిపోయింది. పని నిమిత్తం కుటుంబ సభ్యులు మార్కెట్‌కు వెళ్లారు. ఇంట్లో నుంచి మంటలు రావడంతో చుట్టు పక్కల వారు వెంటనే ఫోన్ ద్వారా ప్రభాకర్‌కు సమాచారం అందించారు. మంటలు తీవ్రంగా వస్తుండడంతో చుట్టు పక్కల వారు నీరు పోసి అదుపులోకి తీసుకొచ్చారు. అప్పటికే విలువైన వస్తువులన్నీ కాలిపోయాయి. సుమారు 2 లక్షల రూపాయల మేర ఆస్తి నష్టం జరిగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రభాకర్ ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఉచిత నైపుణ్య శిక్షణ తరగతులు

రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 3: నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్, భవన నిర్మాణ శాఖ, లేబర్ డిపార్టుమెంట్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక సీవీ రామన్ పాఠశాలలో 15 రోజుల ఉచిత నైపుణ్య శిక్షణ తరగతులు నిర్వహించారు. ఇందులో భాగంగా శనివారం అల్ట్రాటెక్ సిమెంట్ తయారీదారుల ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. తాపీ మేస్త్రీ పని నేర్చుకునేవారికి సిమెంట్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిమెంట్ కంపెనీ టెక్నికల్ ఇంజనీర్, సాంకేతిక నిపుణులు, సెంటర్ ఇంచార్జి బి సుదర్శన్, స్థానిక మేస్త్రీ సంఘం, భవన నిర్మాణ సంఘం అధ్యక్షుడు జిలకర రాజమల్లులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభం

తాండూర్, ఫిబ్రవరి 3: మాదారంలోని సింగరేణి సేవా సమితి భవనంలో ఉచిత బ్యూటీషియన్, మగ్గం శిక్షణ తరగతులను శనివారం బెల్లంపల్లి ఏరియా సేవా సమితి ఉపాధ్యక్షురాలు నళినినరేందర్ ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో అందిస్తున్న ఉచిత వృత్తి శిక్షణ కోర్సులను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, సీనియర్ సేవా సభ్యులు కోమల, సీనియర్‌పర్సనల్ ఆఫీసర్ ప్రశాంత్, సేవాసమితి అండ్ కమ్యూనికేషన్ కో ఆర్డినేటర్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేకాధికారిగా బాధ్యతల స్వీకరణ



చిన్నధర్మారంలో బాధ్యతలు స్వీకరిస్తున్న తహసీల్దార్ భోజన్న

కాసిపేట, ఫిబ్రవరి 3: సర్పంచుల పదవీ కాలం ముగియడంతో చిన్న ధర్మారం పంచాయతీ ప్రత్యేకాధికారిగా శనివారం తహసీల్దార్ భోజన్న బాధ్యతలు స్వీకరించారు. మాజీ సర్పంచు సునీత, స్థానిక వార్డు సభ్యులు ఆయనకు స్వాగతం పలికారు. పంచాయతీ అభివృద్ధికి అందరు సహకరించాలని ప్రత్యేకాధికారి భోజన్న కోరారు.కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యుడు సిరాజ్‌ఖాన్, నాయకులు మూర్తుజా, సునీత తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

దండేపల్లి, ఫిబ్రవరి 3: మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పని చేసి ఇటీవల ఇతర ప్రాంతాలకు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను శనివారం విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం పూలమాల శాలువతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయులు బిసగోని శంకర్‌గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పంచాయతీ పాలకవర్గానికి అభినందన

దండేపల్లి, ఫిబ్రవరి 3: ధర్మారావుపేట గ్రామ పంచాయతీ పాలకవర్గం పదవీ కాలం ముగియడంతో శనివారం గ్రామస్థుల ఆధ్వర్యంలో సర్పంచు దాసరి దేవక్క, ఉప సర్పంచు నక్క గంగన్నతో పాటు వార్డు సభ్యులను ఎంపీటీసీ సభ్యుడు కమలాకర్, నాయకులు ఘనంగా సన్మానించి అభినందిచారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్థులు, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

మంచిర్యాల కలెక్టరేట్, ఫిబ్రవరి 3: దండేపల్లి మండలంలోని గూడెం గ్రామంలో శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయంలో ఈ నెల 18 నుంచి 25వ తేదీ వరకు జరగనున్న శ్రీ సత్యనారాయణ స్వామి వారి కల్యాణ బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శనివారం కలెక్టరేట్ కార్యాయలంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి శ్రీనివాస్ జిల్లా కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి కల్యాణ మహోత్సవానికి హాజరు కావాల ని ఆహ్వానించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఇన్‌స్పైర్ పోటీలకు పది మంది ఎంపిక

ఏసీసీ, ఫిబ్రవరి 3: జిల్లా నుంచి రాష్ట్ర స్థాయి ఇన్‌స్పైర్ పోటీలకు పది మంది విద్యార్థులు ఎంపికైనట్లు డీఈవో యాదయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయిఇన్‌స్పైర్ పోటీలను ఆన్‌లైన్ ద్వారా నిర్వహించామని పేర్కొన్నారు. డిసెంబర్ 20 నుంచి జనవరి 31 వరకు విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టు వీడియోలు, ఫొటోలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేశామని వివరించారు. జాతీయ ఇన్నోవేషన్ ఫౌండేషన్ ప్రతినిధుల నేతృత్వంలో న్యాయ నిర్ణేతలు 102 మంది విద్యార్థుల ప్రాజెక్టుల నుంచి 10 మందిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు తెలిపారు.

భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి

- ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు



జాతర ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు

ఏసీసీ, ఫిబ్రవరి 3: సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు అన్నారు. మంచిర్యాల పట్టణం లోని కాలేజీ రోడ్డు గోదావరి తీరంలో ఈ నెల 21 నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్న సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను ఎమ్మెల్యే శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ అధికారులు, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని పోలీసులకు సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్, పోలీసు,రెవెన్యూ శాఖ అధికారులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తూముల నరేష్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

నస్పూర్: సీసీసీ ముక్కిడి పోచమ్మ గుడి సమీపంలో జరిగే దేవతలు సమ్మక్క-సారక్క జాతర నిర్వహణ ఏర్పాట్లును శనివారం ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు పరిశీలించారు. పనులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. లోటుపాట్లు తలెత్తకుండా సౌకర్యాలను చేయాలని అధికార యంత్రాగాన్ని ఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులతో పాటు ప్రభుత్వ, సింగరేణి అధికారులు పాల్గొన్నారు.

ఓవర్‌బ్రిడ్జి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

ఏసీసీ, ఫిబ్రవరి 3: మంచిర్యాల పట్టణంలోని రైల్వే పై ఓవర్ బ్రిడ్జిపై జరుగుతున్న పనులను ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు, కాంట్రాక్టర్‌కు పలు సూచనలు చేశారు. పనులను త్వరగా పూర్తి చేయాలని , పనుల్లో నాణ్యత పాటించాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలుగకుండా పనులు పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, ఆర్‌అండ్‌బీ అధికారులు, కాంగ్రెస్ నాయకులు చిట్ల సత్యనారాయణ, తూముల నరేష్, రాచకొండ వెంకటేశ్వర్‌రావు, కొండ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

క్యాంపునకు తరలిన కౌన్సిలర్లు

నస్పూర్, ఫిబ్రవరి 3: నస్పూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ కౌన్సిలర్లు శనివారం క్యాంపునకు వెళ్లినట్లు తెలిసింది. మున్సిపాలిటీలో 25వార్డులుండగా కాంగ్రెస్ పార్టీకి 17 కౌన్సిలర్లతో పాటు మిత్రపక్షమైన సీపీఐ ఇద్దరు సభ్యుల మద్దతుతో 19 మంది ఏరాంరకె, చైర్మన్ ప్రభాకర్‌పై పెట్టిన అవిశ్వాసం నెగ్గడంతో నస్పూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ ఖాతాలోకి వెళ్లింది. దీంతో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక కోసం ఈ నెల 9న ప్రత్యేక సమావేశం నిర్వహించడానికి అధికారులు తేదిని ఖరారు చేశారు. ముందు జాగ్రత్తలో భాగంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లను క్యాంపునకు తరలించారు. శనివారం ఉదయం ప్రత్యేక బస్సులో విజయవాడ, రాజమండ్రి, కాకినాడ ప్రాంతాల్లో సందర్శించడానికి బయలుదేరి వెళ్లారు. చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక రోజు నేరుగా ప్రత్యేక సమావేశం హాజరైయ్యే విధంగా టూర్ ప్లాన్ చేసుకున్నట్లు సమాచారం.

భూసార పరీక్షలు నిర్వహించుకోవాలి

- ఏవో సుద్దాల ప్రేమ్‌కుమార్



భూసార పరీక్షలపై అవగాహన కల్పిస్తున్న వ్యవసాయశాఖ అధికారులు

నెన్నెల, ఫిబ్రవరి 3: రైతులు భూసార పరీక్షలు నిర్వహించి నేలలోని సారాన్ని బట్టి ఎరువులు వాడుకుంటే తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడులు సాధించవచ్చని నెన్నెల మండల వ్యవసాయ అధికారి సుద్దాల ప్రేమ్‌కుమార్ అన్నారు. మండలంలోని చిత్తాపూర్, నెన్నెల, ఘన్‌పూర్, బొప్పారం, మన్నెగూడం గ్రామాల్లో శనివారం భూసార పరీక్షలపై రైతులకు అవగాహన కల్పించారు. భూసార పరీక్షల కోసం మట్టి సేకరించే విధానాన్ని వివరించారు. అధిక దిగుబడులు సాధించే ఉద్దేశ్యంతో రైతులు రసాయనిక ఎరువులను ఇష్టారీతిగా వాడుతుండటంతో నేలలు రసాయన సమతౌల్యాన్ని కోల్పోయి నిస్సారమవుతున్నాయన్నారు. దీన్ని అరికట్టేందుకు రైతులు భూసార పరీక్షలను తప్పకుండా చేయించుకోవాలని సూచించారు. రావెప్ ప్రోగ్రాంలో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం జగిత్యాల జిల్లా పొలాస వ్యవసాయ కళా శాల సీనియర్ విధ్యార్థులు భూసార పరీక్షలు చేసి సాయిల్ హెల్త్ కార్డులు అందజేస్తారని వివరించారు. సేవా రుసుముగా రైతులు రూ. 150 మాత్రమే చెల్లించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈవోలు రామ్‌చెందర్, ముత్యం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

తాగునీరు, డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి



కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మందమర్రి టౌన్, ఫిబ్రవరి 3: పట్టణంలోని శ్రీపతినగర్‌లో నెలకొని ఉన్న తాగు నీరు, డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పైడిమల్ల నర్సింగ్, నర్సోజి, సొత్కు సుదర్శన్‌లు కమిషనర్ రాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గత కొద్ది రోజులుగా తాగు నీరు సమస్య తీవ్రంగా ఉందని, కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. డ్రైనేజీలు లేక మురికి నీరు రోడ్లపై ప్రవహిస్తు న్నదని తెలిపారు. వార్డుల ప్రజలు రోగాల బారీన పడే అవకాశాలు ఉన్నాయని, వీలైనంత త్వరగా వీటిని పరిష్కరించాలని కోరారు. దీనిపై కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో దాసరి స్రవంతి, సునీత, పద్మ, నగునూరి రాద, లక్ష్మి పాల్గొన్నారు.

కార్మిక కాలనీల్లో రోడ్డు పనులు ప్రారంభం

మందమర్రి టౌన్, ఫిబ్రవరి 3: కార్మిక కాలనీల్లో కోటి 60 లక్షలతో పట్టణం లోని సింగరేణి యాజమాన్యం రోడ్డు పనులను ప్రారంభించింది. 1,2,3వ జోన్‌తో పాటు పాలచెట్టు ఏరియా, ప్రాణహిత కాలనీతో పాటు మార్కెట్ ఏరియాలో కూడా రోడ్ల నిర్మాణం చేపడుతోంది. గత కొద్ది రోజులుగా రోడ్లు లేక కార్మిక కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని తెలిసి యాజమాన్యం వెంటనే ఈ పనులు చేపట్టింది. ఈ సందర్భంగా మందమర్రి ఏరియా జీఎం మనోహర్ కాలనీల సంక్షేమ కార్యక్రమంలో భాగంగా ఈ పనులు చేపడుతున్నారు. సంస్థ అభివృద్ధి కోసం శ్రమిస్తున్న కార్మిక కుటుంబాల సంక్షేమానికి పెద్దపీట వేస్తామని తెలిపారు.

- ఆరోగ్య కేంద్రాల్లో పెరగని కాన్పులు
- ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్తున్న ప్రజలు
- గర్భిణులను తరలించడంలో సిబ్బంది నిర్లక్ష్యం
- 30 శాతానికి పడిపోయిన ప్రసవాలు
- 12 మంది మెడికల్ ఆఫీసర్లకు మెమోలు జారీ

ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ప్రతి పీహెచ్‌సీలో సగటున రోజుకు ఒకటి చొప్పున నెలకు కనీసం 30 ప్రసవాలు చేయాల్సి ఉంది. కానీ ఆరోగ్య కేంద్రాల్లోని వైద్యులు ఈ లక్ష్యాలపై దృష్టి పెడుతున్న దాఖలాలు లేవు. జిల్లాలోని చాలా ఆరోగ్య కేంద్రాల్లో ఇదే పరిస్థితి ఉండడంతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుబ్బారాయుడు శుక్రవారం 12 మంది మెడికల్ ఆఫీసర్లకు మెమోలు జారీ చేశారు.



లక్ష్యాలపై అలక్ష్యం



మంచిర్యాల, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): గర్భిణులకు డెలివరీలు చేయడంలో ప్రైవేటు ఆస్పత్రుల హవా కొనసాగుతోంది. ప్రభుత్వ పరంగా ఎన్ని సరికొత్త పథకాలు తీసుకొచ్చినా సర్కారు దవాఖానాల్లో పురుడు పోసుకొనే మహిళల సంఖ్య నానాటికి తగ్గిపోతోంది. ఆర్థిక స్తోమత అంతంత మాత్రంగా ఉన్న కుటుంబాలు కూడా డెలివరీల కోసం ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నాయి. దానికి అనేక కారణాలు ఉన్నప్పటికీ ప్రభుత్వ ఆస్పత్రుల్లో సరియైన చికిత్స ఉండదనే అభిప్రాయంతో పాటు సిబ్బంది నిర్లక్ష్యం కూడా ప్రధాన పాత్ర పోషిస్తోంది. డబ్బులు ఖర్చయినా ప్రైవేటులో బాగా చూస్తారనే అభిప్రాయం బలంగా నాటుకోవడం కూడా ప్రభుత్వ ఆస్పత్రులు లక్ష్యాన్ని చేరుకోలేకపోవడానికి కారణం అవుతున్నాయి.

70 శాతం లక్ష్యం..

ప్రభుత్వ లక్ష్యం మేరకు 70 శాతం డెలివరీలు ప్రభుత్వ ఆస్పత్రుల్లో జరగాల్సి ఉంది. అయితే అందుకు భిన్నంగా కేవలం 30 శాతం మాత్రమే ప్రభుత్వ దవాఖానాల్లో కాన్పులు జరుగుతున్నాయి. అదే ప్రైవేటు అయితే 80 నుంచి 90 శాతం మేర డెలివరీలు నమోదు అవుతున్నాయి. ఉదాహరణకు జిల్లా వ్యాప్తంగా డిసెంబరు నెలలో జరిగిన డెలివరీలను పరిశీలిస్తే ప్రభుత్వ ఆస్పత్రుల్లో వాటి సంఖ్య గణనీయంగా పడిపోయింది.

మంచిర్యాల జిల్లాలో మిగతా ఏరియాలతో పోలిస్తే ప్రైవేటు ఆస్పత్రుల సంఖ్య అధికంగా ఉండటం, ముహూర్తాలు, నిర్ణయించుకున్న సమయానికి డెలివరీలు చేస్తుండడంతో జనాలు వాటిలో చేరేందుకే ఇష్ట పడుతున్నారు. అదే ప్రభుత్వ ఆస్పత్రుల్లో నొప్పులు వస్తేనే డెలివరీ చేస్తారు. గర్భిణి పురిటి నొప్పులతో ఆస్పత్రి వస్తే వాటిని నిర్ధారించిన తరువాత, డెలివరీ అయ్యే అవకాశం ఉంటేనే సర్కారు దవాఖానాల్లో చేర్చుకుంటారు. లేనియెడల మళ్లీ రావాలని చెప్పి పంపిస్తారు. ఇది కూడా ప్రైవేటులో అధిక డెలివరీలకు కారణం అవుతోంది. మరోవైపు సిబ్బంది నిర్లక్ష్యం కూడా సర్కారు దవాఖానల పట్ల చిన్నచూపుకు కారణం అవుతోంది. మహిళలు గర్భం ధరించగానే ప్రభుత్వ ఆస్పత్రుల్లో పేర్లు నమోదు చేసుకుంటుండగా, తీరా నెలలు నిండిన తరువాత ప్రైవేటులో పురుడు పోసుకుంటున్నట్లు తెలుస్తోంది. నెలలు నిండిన గర్భిణిలను ఆశాలు, ఏఎన్‌ఎంలు ప్రభుత్వ ఆస్పత్రులకు చేర్చడంలో నిర్లక్ష్యం వహిస్తున్నందునే ఈ పరిస్థితి నెలకొంటున్నట్లు తెలుస్తోంది.

సిజేరియన్లకే పెద్దపీట..

సర్కారు దవాఖానలతో పోలిస్తే ప్రైవేటు ఆస్పత్రుల్లో సిజేరియన్లకే పెద్దపీట వేస్తున్నారు. ప్రభుత్వపరంగా జిల్లాలో ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌తో పాటు ఒక ఏరియా ఆస్పత్రి, 17 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 4 అర్బన్ ఆరోగ్య కేంద్రాలు, 3 క్లస్టర్ హెల్త్ సెంటర్లు, 2 బస్తీ దవాఖానాలు ఉన్నాయి. వీటిలో డిసెంబరు మాసంలో జరిగిన 574 డెలివరీలలో 265 నార్మల్, 309 సిజేరియన్లు ఉన్నాయి. అంటే దాదాపుగా 48 శాతం మేర నార్మల్ డెలివరీలు అవుతున్నాయి.

అదే ప్రైవేటు విషయానికి వస్తే డిసెంబరు నెలలో జరిగిన 437 కాన్పుల్లో 389 సిజేరియన్లు, 48 నార్మల్ డెలివరీలు అయ్యాయి. దీన్ని బట్టి ప్రైవేటు ఆస్పత్రుల్లో కేవలం 10 శాతం మేర మాత్రమే నార్మల్ డెలివరీలు జరుగుతున్నాయి. ఇదిలా ఉండగా ప్రైవేటు ఆస్పత్రుల్లో సిజేరియన్లు అధికంగా ఎందుకు అవుతున్నాయో తెలుసుకునేందుకు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ముగ్గురు సభ్యులతో కూడిన మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఆయా బృందాలు జిల్లాలోని ప్రైవేటు ఆసుపత్రుల్లో సిజేరియన్లు ఎందుకు చేయాల్సి వచ్చిందో కారణాలను నిర్వాహకుల నుంచి లిఖిత పూర్వకంగా సేకరిస్తున్నాయి. ప్రభుత్వం అన్ని ఆసుపత్రుల్లో సిజేరియన్ల సంఖ్యను తగ్గించాలనే ప్రయత్నంలో భాగంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సమగ్ర సమాచారం సేకరిస్తోంది.

మెడికల్ ఆఫీసర్లకు మెమోలు జారీ..

జిల్లాలోని సర్కారు దవాఖానాల్లో డెలివరీలు చేయడంలో లక్ష్యాన్ని చేరని 12 మంది మెడికల్ ఆఫీసర్లకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుబ్బారాయుడు ఈ నెల 2న మెమోలు జారీ చేశారు. మెమోలు జారీ అయిన మెడికల్ ఆఫీసర్లలో 100 శాతం లక్ష్యాన్ని చేరుకోలేని వారిలో కృష్ణ (భీమిని పీహెచ్‌సీ), ఉమాశ్రీ (జన్నారం పీహెచ్‌సీ), రమేశ్ (మందమర్రి పీ హెచ్‌సీ), సమత (నస్పూర్ పీహెచ్‌సీ), లక్ష్మణ్ (నెన్నెల పీహెచ్‌సీ), సుచరిత (షంషీర్‌నగర్ యూపీహెచ్‌సీ), కుమార స్వామి (తాండూరు పీహెచ్‌సీ), ఎంజలిన్ (తాళ్లగురిజాల పీహెచ్‌సీ), క్రాంతి (తాళ్లపేట పీహెచ్‌సీ), ముస్తఫా (పాత మంచిర్యాల యూపీహెచ్‌సీ) ఉన్నారు. అలాగే 70 శాతం కన్నా తక్కువగా ప్రసవాలు నమోదైన హాజీపూర్, రాజీవ్‌నగర్, షంషీర్ నగర్, తాండూరు, నస్పూర్, అంగ్రాజ్‌పల్లి, దండేపల్లి, పాత మంచిర్యాల, జైపూర్, మందమర్రి, భీమిని, జన్నారం ఆరోగ్య కేంద్రాలకు మెమోలు జారీ అయ్యాయి.

గ్రామాల్లో బీజేపీని బలోపేతం చేయాలి

- గావ్ చలో అభియాన్‌లో మండల అధ్యక్షుడు బైస మల్లేష్

వేమనపల్లి, ఫిబ్రవరి 3: గ్రామాల్లో బీజేపీ పార్టీని నాయకులు, కార్యకర్తలు మరింత బలోపేతం చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు బైస మల్లేష్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం గావ్ చలో అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో తిరుగుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో కూడా బీజేపీ అభ్యర్థులు విజయం సాధిస్తారన్నారు. ప్రధాని మోదీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో మండల ఉపాధ్యక్షుడు పులగం తిరుపతి, నాయకులు పుల్లయ్య, వెంకటేశం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తాండూర్: కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి బీజేపీ కార్యకర్త ప్రజలకు వివరించాలని బీజేపీ జిల్లా కార్యదర్శి మాసు రజనీ అన్నారు. శనివారం తాండూర్ మండల కేంద్రంలోని ఐబీ బీజేపీ కార్యాలయంలో జరిగిన గావ్ చలో అభియాన్ కార్యక్రమంలోభాగంగా సమావేశం నిర్వహించారు. సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకులు చిలువేరు వేషగిరి, మండల ప్రధాన కార్యదర్శి దూడపాక భరత్, ఉపాధ్యక్షుడు పుట్ట కుమార్, మండల అధికార ప్రతినిధి సిద్దం మల్లేష్, కోశాధికారి రాచర్ల సురేష్, శ్రావణ్, మదు, నాయకులు పాల్గొన్నారు.



వేమనపల్లిలో మాట్లాడుతున్న బీజేపీ మండల అధ్యక్షుడు మల్లేష్

నెన్నెల: మండలంలోని నందులపల్లిలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శనివారం గావ్ చలో అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేసేందుకు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు నాయకులు తెలిపారు. కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి మోదీ అమలు చేస్తున్న పథకాలను వివరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు శైలెందర్ సింగ్, జిల్లా అధికార ప్రతినిధి శ్రీకృష్ణ దేవరాయులు, మండల ఉపాధ్యక్షులు గడ్డం శ్రీనివాస్‌గౌడ్, నాయకులు కోట వంశీ, కూనారపు యాదగిరి, నారాయణ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లి టికెట్ కోసం దరఖాస్తు

మందమర్రి టౌన్, ఫిబ్రవరి 3: పెద్దపల్లి ఎంపీ స్థానానికి చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి తనయుడు గడ్డం వంశి వివేక్ శనివారం దరఖాస్తు చేసుకున్నారు. బుధవారం ఆయన తన అనుచరులతో కలిసి గాంధీ భవన్‌లో ఈ దరఖాస్తును అందజేశారు. అంతకు ముందు హైదరాబాద్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు.

- పెద్దపల్లి పార్లమెంట్ టికెట్ కోసం మందమర్రికి చెందిన జిల్లా పీసీసీ సభ్యుడు నూకల రమేష్ దరఖాస్తు చేసుకున్నారు. శనివారం ఆయన తన అనుచరులతో గాంధీ భవన్‌కు వెళ్లి దరఖాస్తు అందజేశారు.

ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేత

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 3: మండలంలోని గూడెం గుట్ట శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామిదేవస్థానంలో ఈ నెల 18 నుంచి 25వ తేదీ వరకు నిర్వహించనున్న బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు, కలెక్టర్ సంతోష్‌కు ఆలయ అధికారులు శనివారం అందించారు. అర్చకులు శేష వస్త్రాలతో వారిని సన్మానించారు. . బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ నెల 21న స్వామి వారి కల్యాణం ఉంటుందని, తప్పక హాజరు కావాలని ఎమ్మెల్యేను కోరారు కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణాధికారి శ్రీనివాస్, పండితుడు నారాయణ శర్మ, అర్చకుడు సంపత్, సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

6 నుంచి సైన్స్ పోటీలు

- డీఈవో యాదయ్య

ఏసీసీ, ఫిబ్రవరి 3: జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 6వ తేదీ నుంచి విద్యార్థులకు సైన్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు డీఈవో యాదయ్య శనివారం ఒక ప్రకటనలో తెలి పారు. 6వ తేదీన పాఠశాల స్థాయిలో, 7వ తేదీన మండల స్థాయిలో,10న జిల్లా స్థాయిలో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల స్థాయి పోటీల్లో ఒక్కో విభాగం నుంచి మొదటి స్థానం పొందిన విద్యార్థిని ఎంపిక చేసి మండల స్థాయి పోటీలకు పంపిస్తామని పేర్కొన్నారు. ప్రతి పాఠశాల నుంచి నాలుగు విభాగాలకు గాను నలుగురు విద్యార్థులను ఎంపిక చేయాలని సూచించారు. మండల స్థాయి పోటీల్లో ఒక్కో విభాగం నుంచి ప్రథమ స్థానం పొందిన నలుగురు విద్యార్థులను ఎంపిక చేసి ప్రతి మండలం నుంచి నలుగురిని జిల్లా పోటీలకు పంపించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా స్థాయి పోటీల్లో ఒక్కో విభాగం నుంచి ముగ్గురి చొప్పున మొత్తం 12 మందిని ఎంపిక చేసి ఈ నెల 28 నుంచి నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలకు పంపిస్తామని తెలిపారు. జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంఈవోలు ఆసక్తి ఉన్న విద్యార్థులను ప్రోత్సహించాలని తెలిపారు. వివరాల కోసం జిల్లా సైన్స్ అధికారి 98495 50200లో సంప్రదించాలని సూచించారు.

జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ పోటీలు

ఏసీసీ, ఫిబ్రవరి 3: పట్టణంలోని జిల్లా సైన్స్‌కేంద్రంలో జిల్లా స్థాయి చెకుముకి సైన్స్‌పోటీలను శనివారం నిర్వహించారు. మండల స్థాయి నుంచి జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులకు నిర్వహించిన పోటీలను డీఈవో యాదయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్స్ పట్ల ఆసక్తిని పెంచడానికి, విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ చెకుముకి పోటీలు ఎంతో ఉపయోగపడుతాయని తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయికి ఎంపికైన వారిలో లాసెట్టి శ్వేత, అరవింద్‌గౌడ్, ఆర్ విష్ణువర్ధన్‌లు మొదటి స్థానంలో నిలిచారని చెప్పారు. ఇంగ్లీష్ మీడియం నుంచి జోయ, ఇన్‌షాతహరీన్, షబానాజ్, ప్రైవేటు పాఠశాలల విభాగం నుంచి సాత్విక, సియాగిల్డా, హర్షిత్‌దేవ రాజ్ ఎంపికైనట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి మధుబాబు, ఎంఈవో జాడి పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

సజావుగా ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు

ఏసీసీ, ఫిబ్రవరి 3: ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు మూడో రోజు శనివారం జిల్లా వ్యాప్తంగా సజావుగా సాగాయి. ఉదయం జనరల్‌లో 593 మంది విద్యార్థులకు 573, ఒకేషనల్ లో 609 మందికి గాను 498 మంది పరీక్ష రాశారు. మొత్తం 1,202 మందికి గానూ 1,071 మంది హాజరయ్యారు. మధ్యాహ్నం జనరల్ విభాగంలో 542 మందికి 521 మంది, ఒకేషనల్‌లో 656 మందికి 424 మంది పరీక్ష రావారు. మొత్తం 1,198 మందికి 1,145 మంది హాజరయ్యారు. 36 పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు డీఐఈవో శైలజ తెలిపారు.

టాలెంట్ పరీక్ష నిర్వహించడం అభినందనీయం



ప్రశంసాపత్రాలు అందుకున్న విద్యార్థులు

ఏసీసీ, ఫిబ్రవరి 3: విద్యార్థులకు టాలెంట్ పరీక్ష నిర్వహించడం అభినందనీయమని డీఈవో యాదయ్య అన్నారు. తెలంగాణ సోషల్ స్టడీస్ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు శనివారం టాలెంట్ టెస్టు నిర్వహించారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఈ టెస్టులో జిల్లాలోని 64 పాఠశాలల నుంచి 180 మంది విద్యార్థులు పాల్గొన్నారు. టాలెంట్ టెస్టులో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు డీఈవో యాదయ్య బహుమతులు అందజేశారు. డీఈవో మాట్లాడుతూ విద్యార్థులను పబ్లిక్ పరీక్షలకు సిద్ధం చేయడానికి సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు టాలెంట్ టెస్టు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ టాలెంట్ టెస్టులో ఇంగ్లీష్ మీడి యంలో జడ్పీహెచ్‌ఎస్ వెల్గనూరు విద్యార్థి అభినయ్, మంచిర్యాల జడ్పీహెచ్‌ఎస్ బాలికల పాఠశాల విద్యార్థి శివనందిని, బెల్లంపల్లి బజార్ ఏరియా జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థి జశ్వంత్, తెలుగు మీడియంలో కోటపల్లి కేజీబీవీ విద్యార్థి సంధ్యారాణి, కలమడుగు విద్యార్థిని లత, బెల్లంపల్లి కేజీబీవీ విద్యార్థిని నాగజ్యోతి విజేతలు గా నిలిచారు. కార్యక్రమంలో ఎంఈవో జాడి పోచయ్య, సెక్టోరి యల్ అధికారి సత్యనారాయణ మూర్తి, హెచ్‌ఎం పద్మావతి, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నరేందర్‌రావు, ఇప్పలపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

సదా మీ సేవలో ఆంధ్రజ్యోతి

అ చిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి
చందాదారులు/సంవత్సర చందాదారులుగా చేరాలనుకుంటూన్నారా!
అయితే దిగువ పేర్కొన్న ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు
మా సిబ్బంది తక్షణం వచ్చి మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు.

పత్రిక పంపిణిలో మీరు ఏమైనా అసౌకర్యం
ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు.
మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు.

మంచిర్యాల : 7780658811
9492968431
C.O : 99854 11276

ఇట్లు: బ్రాంచ్ మేనేజర్

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

BUSINESS OFFER
★ Sri Avani Eco-life Pvt. Ltd.
తక్కువ పెట్టుబడితో వ్యాపారాన్ని ప్రారంభించండి. ప్లాస్టిక్ కవర్లకు బదులుగా బయో డిగ్రేడబుల్ కవర్లను మార్కెటింగ్ చేయుటకు మండలాల వారిగా డీలర్లు కావలెను.
Ph:9493786468 / 6301041696.
AJH-13344

3+2 స్కీం కలదు

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు.
పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడీవిటి

క్లాసిఫైడ్ ప్రకటనలకు సంప్ర : మంచిర్యాల
సెల్ : 99854 11038, 99854 03314

క్లాసిఫైడ్ ప్రకటనలకు సంప్ర : కాగజ్‌నగర్
సెల్ : 99854 08147